# యర్రబోరెపల్లెలో పెన్షన్ పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే అమిలినేని.

**కుందుర్పి మే, 30,జనసముద్రం న్యూస్:**
నేడు ఆరాధనోత్సవంలో పాల్గొననున్న

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు రానున్న రెండు రోజులలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ సంక్షేమ, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, మే 31 మరియు జూన్ 1 తేదీల్లో నిర్వహించే కార్యక్రమాలకు హాజరుకానున్నారు.

ఈ మేరకు ఎమ్మెల్యే కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆదివారం ఉదయం 8 గంటలకు సద్గురు గుడికల్ అల్లీపీరా స్వాముల వారి 20వ ఆరాధనోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

ఆరాధనోత్సవంలో స్వాముల వారికి ప్రత్యేక పూజలు, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్న ఈ సందర్భంగా భక్తులతో, మరియు ప్రజల తో మమేకమై కార్యక్రమ నిర్వహణపై నిర్వాహకులను అభినందించనున్నారు.

అనంతరం జూన్ 1వ తేదీ ఉదయం 8 గంటలకు శెట్టూరు మండలంలోని యరబోరెపల్లి గ్రామంలో నిర్వహించే ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొననున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు మరియు ఇతర లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయనున్నారు.



ప్రతి నెల మొదటి తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. గ్రామస్థుల సమక్షంలో పింఛన్ల పంపిణీ చేపట్టి లబ్ధిదారులతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడనున్నారు.

గ్రామ ప్రజల సమస్యలు, స్థానిక అవసరాలు, అభివృద్ధి పనుల పురోగతిపై కూడా ఎమ్మెల్యే తెలుసు కొనే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు చేరుతున్న తీరును పరిశీలించనున్నారు.

యరబోరెపల్లి గ్రామంలో కార్యక్రమం విజయవంతం చేసేందుకు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

పింఛన్ల పంపిణీ కేంద్రం వద్ద తాగునీరు, నీడ, కూర్చునే సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

ఈ రెండు కార్యక్రమాలకు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. అలాగే ప్రజలు కూడా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని శాసనసభ్యులు కోరారు.

కళ్యాణదుర్గం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమాలకు హాజరై విస్తృతంగా వార్తా కవరేజ్ అందించాలని ఎమ్మెల్యే కార్యాలయం విజ్ఞప్తి చేసింది. ప్రజా సంక్షేమ కార్యక్రమాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని పేర్కొంది.

# ఆరోగ్య వర్షిని ట్రస్ట్ సేవలు అభినందనీయం

**పొత్తూరి రామరాజు**

**మొగల్తూరు మే 30 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు మండలం, మొగల్తూరు గ్రామంలోని ఆదర్శ కాలనీలో ఆరోగ్య వర్షిణి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించి, మానసిక వికలాంగురాలైన మేరీ (35 సంవత్సరాలు)కు వీల్‌చైర్‌ను బహూకరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పుత్తూరు రామరాజు హాజరై, మేరీకి వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ, సమాజంలోని నిరుపేదలు, దివ్యాంగులు మరియు ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆరోగ్య వర్షిణి ట్రస్ట్ సేవలను అభినందించారు.

ఆరోగ్య వర్షిణి ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, అవసరంలో ఉన్న వారికి సహాయం అందించడమే తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జక్కం శ్రీమన్నారాయణ ఏఎంసీ చైర్మన్ నాగిడి రాంబాబు ట్రస్ట్ చైర్మన్, గుబ్బల నాగరాజు మొగల్తూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు.

కత్తిమండ ముత్యాలరావు, మాజీ ఎంపీపీ మామిడి చెట్టు సత్యనారాయణ మాజీ సర్పంచ్ పాల రాంబాబు జిల్లా బీసీ సెల్ నాయకులుకొల్లాటి

జక్కం చెట్టి ఏసుబాబు మొగల్తూరు మండలం తెలుగు యువత అధ్యక్షులు

కొల్లాటి భోగరాజు, పెచ్చెట్టి నాగేశ్వరావు, పితాని శేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కీర్తిశేషులు పండ్ర రాజేష్ 15,వ వర్ధంతి సందర్భంగా అన్నదానం






**పంట గణేష్ ఆధ్వర్యంలో**

**జనసముద్రం న్యూస్ మే 30**
**నియోజకవర్గ న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా కోడూరు మండలం రైల్వే కోడూరు మండలం పాత బజారు బలిజ వీధి నివాసులు పండ్ర సుబ్బరాయుడు గారి తనయుడు పండ్రా రాజేష్ 15వ వర్ధంతి సందర్భంగా వారి స్నేహితులు పంట గణేష్ తరపున ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీ నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు 30-05-2026 మధ్యాహ్నం అద్భుతమైన ప్రత్యేక అన్నదానం జరిపించారు

ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరు పిల్లల పుట్టినరోజులకు పెద్దల పెళ్లిరోజులకు మరి ఇతర ఏ శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను 9703105755,9030068619,8501005384,8919311024.

# గ్లోబల్ డిగ్రీస్ ఎడ్యుకేషన్ మోర్ కన్సల్టివ్ సర్వీసెస్ లకు ఆహ్వానం.

**నెల్లూరు, మే 30, జనసముద్రం జిల్లా ప్రతినిధి**




మా సమస్త నందు దేశ విదేశాలలో చదువుకునేందుకుగొప్ప అవకాశం కల్పిస్తున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు తెలిపారు. శనివారంసాయంత్రం పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్లోబల్ డిగ్రీ ఎడ్యుకేషన్డ మోర్ కన్సల్టి సర్వీసు నిర్వహించు సెమినార్ సమావేశం దేశ, విదేశాల నందు హైయ్యర్ ఎడ్యుకేషన్ కొరకు, కన్సల్టి ద్వారా ఆసక్తి లేని విద్యార్థులకు దేశ విదేశాల్లో అన్ని కోర్సులలో ఎంఎస్, మెడిసిన్, పీజీ, ఆస్ట్రేలియా, కెనడా, యునైటెడ్ కింగ్ డమ్ యూకే లండన్ ఎం ఎస్ ఏ జర్మనీ, ఇటలీ, ఐలాండ్, న్యూజిలాండ్ నందు ఆసక్తిగలవారు గ్లోబల్ డిగ్రీస్ అబార్డు ఎడ్యుకేషన్ కన్సల్టి సర్వీసులు వారిని సంప్రదించి సద్వినియోగం చేసుకోవాల్సిందిగా నిర్వాహకులు కోరారు. ఈ మేరకు డాక్టర్ జడ్పీ శేషారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ బిల్డింగ్ అపోలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎదురుగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మీనా కుమార్ జస్టి మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన బొడ్డు

**తూర్పుగోదావరి/సీతానగరం/మే30/జనసముద్రం న్యూస్ :**



స్థానిక మండలంలో రూడా చైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షులు మరియు రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని రామచంద్రాపురం, సింగవరం, వంగలపూడి, చినకొండేపూడి, సీతానగరం, రఘుదేవపురం, మిర్తిపాడు, మునికూడలి, కాటవరం, బొబ్బిలిలంక, మరియు కూనవరం గ్రామాలకు చెందిన పలువురికి ప్రభుత్వం నుండి మంజూరైన సుమారు 23 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గెద్దం తిమ్మారావు, వలవల రాజా, చిట్టూరి రంగారావు, ఓబిలినేని కృష్ణ చైతన్య, సంగన చిన్న పోశియ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ పరీక్ష ఫలితాలలో 2వ ర్యాంకు సాధించిన బర్మల ఆశ్రిత

**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, మే 30, మెదక్ జిల్లా**



చిన్న శంకరంపేట మండల మోడల్ స్కూల్ లో 6 వ తరగతిలో చేరడానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలో గజగట్లపల్లి ప్రాథమికొన్నత పాటశాల నుండి 7 గురు విద్యార్థులు అర్హత సాధించారు. మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలో గజగట్లపల్లీ గ్రామానికి చెందిన భర్మల అశ్రీత మండలంలో 2 వ ర్యాంక్, గిరుకాల దేవరాజు 21, ర్యాంకు సాధించారు.

# లారీ ప్రయాణిస్తుండగా కూలిపోయిన వంతెన

**భీమవరం మే 30 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**



పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలంలో భీమవరం నుంచి దొంగ పెండి వచ్చే రహదారిలో ఉన్న వంతెన కాలం చెల్లడంతో కూలిపోయింది. వివరాల్లోకి వెళ్తే దొంగపిండి గ్రామం వద్ద ఇసుక లారీ లోడ్ తో వెళు తుండగా వంతెన కూలి పోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. అయితే గ్రామానికి ఈ మార్గం ఒక్కటే కావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం ఈ ప్రమాదాన్ని కారణం కావచ్చు ను స్థానిక ప్రజలు ప్రయా ణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ద్వారకాతిరుమల కుంకుళ్ళమ్మ ఆలయంలో వైభవంగా సహస్ర దీపాలంకరణ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 30 ద్వారకాతిరుమల ప్రతినిధి.**





పౌర్ణమి పురస్కరించుకుని ద్వారకాతిరుమలలోని శ్రీ కుంకుళ్ళమ్మ అమ్మవారి ఆలయం భక్తుల నామస్మరణతో మార్మోగింది. ఈ పవిత్రమైన రోజున ఆలయంలో ప్రత్యేకంగా నిర్వహించిన సహస్ర దీపాలంకరణ కార్యక్రమం భక్తులను కనువిందు చేసింది. అధిక సంఖ్యలో వెలిగించిన దీపాల కాంతులతో అమ్మవారి ఆలయ ప్రాంగణం ధగధగలాడింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ద్వారా అమ్మవారి సన్నిధిలో భక్తులకు కైవల్య అనుభూతి లభించింది. పౌర్ణమి వెన్నెలలో, దీపపు వెలుగుల మధ్య జరిగిన ఈ అలంకరణ కార్యక్రమం భక్తుల భక్తిభావాన్ని మరింత పెంపొందించింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి దీవెనలు అందుకున్నారు.

# సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న కార్మిక సంఘాలు



**జన సముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్**


మే 30 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఎఫ్సీఐ గోదాంలో హమాలీ కార్మికులు సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు సిఐటియు మండల కార్యదర్శి కామ్రేడ్ అంబటి లక్ష్మణ్ జెండాను ఆవిష్కరించినారు అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల పరిరక్షణకు శ్రామిక వర్గాల ఐక్యతకు చేస్తున్న పోరాటాలను గుర్తు చేసుకుంటూ సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించామన్నారూ ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు కూకటికారు బుచ్చయ్య ఎఫ్సిఐ అమాలి కార్మికులు పాల్గొన్నారు

# పేదలతో గుడిసెలు వేయించి.. రూ.కోట్ల విలువైన భూమి కబ్జాకు రియల్టర్ల యత్నం



హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ-నార్సింగి గ్రామాల పరిధిలో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. ముష్కిన్ చెరువు అభివృద్ధి పేరుతో చేస్తున్న కబ్జాలకు చెక్ పెట్టింది. చెరువులో.. రూ.5,500 కోట్ల విలువైన కబ్జాలను తొలగించి భూమి చుట్టూ ఫెన్సింగ్ వేస్తోంది. హెచ్ఎండీఏ లెక్కల ప్రకారం చెరువు 52.20 ఎకరాల పరిధిలో ఉండగా.. చెరువు మధ్యలోంచి కట్ట నిర్మించి 34.21 ఎకరాలు కబ్జా చేసే ప్రయత్నం జరిగిందని హైడ్రా పేర్కొంది. సీఎస్ఆర్ నిధులతో చెరువు అభివృద్ధి పనులు చేపట్టిన నిర్మాణ సంస్థ.. అభివృద్ధి మాటున కబ్జాకు ప్రయత్నించింది. గ్రామ రికార్డుల ప్రకారం చెరువు పరిధి 59.11 ఎకరాలు కాగా.. ఇందులో ప్రభుత్వ శిఖం 20.23 ఎకరాలు, మిగతా అంతా పట్టాభూమి. అక్కడ ఎలాంటి నిర్మాణపనులు చేపట్టరాదనే నిబంధల్ని ఉల్లంఘించిన రియల్టర్లు.. పేదల పేరుతో గుడిసెలు వేసి కొట్టేయాలని ప్రయత్నించారు. ఖాళీ చేయాలని రెండు నెలల సమయం ఇచ్చిన హైడ్రా .. హద్దులు నిర్ధారించి ఇవాళ ఫెన్సింగ్ వేస్తోంది. చెరువు మధ్యలో వేసిన కట్టను తొలగించింది.

## జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం: కలెక్టర్



**జనసముద్రం న్యూస్, ఏలూరు, మే, 30:**

జూన్, 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్, 7వ తేదీ నుండి జూన్, 20వ తేదీ వరకు 14 రోజులపాటు రాష్ట్రంలో నిర్వహించనున్న కార్యక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో శనివారం రాష్ట్ర సచివాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ సాయిప్రసాద్ మాట్లాడుతూ జూన్, 21 వతేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవము సందర్భంగా జూన్, 7వ తేదీ నుండి జూన్, 20వ తేదీ వరకు రాష్ట్రంలో జిల్లా స్థాయిలో ప్రతీ జిల్లాలో చేయవలసిన రోజూవారీ కార్యక్రమాలు, జిల్లాలకు కేటాయించిన థీమ్ లు, ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రాలలో యోగా కార్యక్రమాల నిర్వహణ, తదితర అంశాలను సీఎస్ కలెక్టర్లకు తెలియజేసారు.

ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జూమ్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## మనసున్న మనిషి అన్న యొనుముల కేశవరెడ్డి -: పేరుపోగు జార్జి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, మే 30:**

ప్రజా నాయకుడు.రాజకీయ నాయకుడు, రాజకీయ విశ్లేషకులు తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరంకృషి చేసిన , నాయకుడు, మనసున్న మనిషి మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యొనుముల కేశవరెడ్డి ని శాలువాతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఆ భగవంతుడు మీకు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను అని దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగు జార్జి తెలిపారు.

## వంట సహాయకులకు ఓరియంటేషన్ కార్యక్రమం

**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే30/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండల స్థాయి 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమం వెదుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా జరిగింది. మండల విద్యాశాఖాధికారి-2 ఎస్. ఉషారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏడి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం అమలులో భాగంగా ఎస్ఓపి ప్రకారం వంట చేయడం, వడ్డించడంపై వంట సహాయకులకు పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, తగిన పరిష్కారాలను వివరించారు.

పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచడానికి వంట



సహాయకులు తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ మూషా మహమ్మద్, సీఆర్పీ ఎమ్. చంటిబాబు మరియు మండలంలోని ఎండిఎం వర్కర్లు పాల్గొన్నారు.

## దేగల సైద రాజు కు కృతజ్ఞతలు తెలియజేసిన నవులూరి శివారెడ్డి



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్.

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 30:**

అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా తనను నియమించినందుకుగాను ఆ పార్టీ వ్యవస్థాపకులు దేగల సైద రాజు కు నవులూరి శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ.. ముందు ముందు ఈ అమరావతి పార్టీ నీ మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## వైఎన్ఆర్ చారిటీస్ మానవత్వం: గుండె చికిత్సకు ఆర్థిక సాయం

**కానూరు: జనసముద్రం ప్రతినిధి సురేష్**

కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలో వైఎన్ఆర్ చారిటీస్ ముందుంటుందని మరోసారి నిరూపితమైంది. కానూరు కామయ్య తోపులోని గుణ రెసిడెన్సీలో నివాసం ఉంటున్న భవిశెట్టి సాయి నెహ్రూన్ కొంతకాలంగా డయాలసిస్ చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలోనే ఆయనకు తాజాగా గుండె సంబంధిత సమస్య తలెత్తడంతో, వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఆయన ప్రస్తుతం డాక్టర్ శివ ప్రసాద్ హృదయాలయ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు.

ఈ విషయాన్ని తెలుసుకున్న వైఎన్ఆర్ చారిటీస్ ప్రతినిధులు వెంటనే స్పందించారు. బాధిత కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకున్న వైఎన్ఆర్ చారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్, తక్షణమే స్పందించి సాయి



నెహ్రూన్ చికిత్స నిమిత్తం రూ. 5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎన్ఆర్ చారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్తో పాటు కోనేరు బోసు, గొంది రాజా పాల్గొన్నారు. తమను ఆదుకున్న వైఎన్ఆర్ చారిటీస్ ప్రతినిధులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## సాలా బాద్ లో విద్యుత్ కార్మికునికి కరెంట్ షాక్ తో గాయాలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 30:**

ఒంటిమిట్ట మండలం సాలబాదులో శనివారం నూతనంగా ట్రాన్స్ ఫార్మర్ నిర్మాణ పనులు చేపడుతుండగా కరెంటు స్థంభం పై నుండి రమణ అనే కార్మికుడు విద్యుత్ షాక్ తో కిందబడి గాయాల పాలయ్యాడు. రమణ కు 30 శాతం శరీరం కాలినట్లు సమాచారం. ఈ మేరకు రమణ ను 108 లో కడప రిమ్స్ కు చికిత్స నిమిత్తం తరలించారు .



## కేశవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమం





**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, మే 30:**

మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దగ్గర కనిగిరి శ్రీనివాసరావు మరియు ఎస్.కె. ఖాజావలి యెనుముల కేశవరెడ్డి జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ టిడిపి నాయకులు యెనుముల కేశవరెడ్డి పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగినేడి బాలకృష్ణ ధర్మపత్ని శ్రీలక్ష్మి పెళ్లిరోజు సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో





**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి, మే 30;**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో మహా అన్నదాన కార్యక్రమం భాగంగా శనివారం దాతలుగా సంగినేడి బాలకృష్ణ ధర్మపత్ని శ్రీలక్ష్మి పెళ్లిరోజు సందర్భంగా అన్నప్రసాద భోజనాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కారంపూడి టౌన్ అధ్యక్షులు బొమ్మిన శేషగిరిరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు తోట నరసింహారావు (అబ్బాయి), పలిశెట్టి కొండ పాల్గొన్నారు. సంగిరెడ్డి బాలకృష్ణ మాట్లాడుతూ అన్ని దానాల్లో మిన్న అన్నదాన కార్యక్రమం నారాయణ సేవ చాలా పుణ్యమైన కార్యక్రమాన్ని దాతలుగా అందరూ ముందుకు వచ్చి ఇటువంటి కార్యక్రమాలకు సహకారం అందించాలని కోరారు, ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, సముద్రాల పద్మ, బళ్లారి పార్వతి, చింతల శారద, ఆతుకూరి అంజిని, సూరే ధనలక్ష్మి, పల్లా పద్మ, యక్కల రమాదేవి, చిన్ని అనంతలక్ష్మి, గుండా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## దళిత నేత పులుగుజ్జు ఫ్రాంక్లిన్ ప్రథమ వర్ధంతి వేడుకలు

**జంగగుంట్ల మే 30 (జన సముద్రం న్యూస్)**

దళిత నాయకులు ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు పులుగుజ్జు ఫ్రాంక్లిన్ వర్ధంతి వేడుకలను శనివారం జంగంగుంట్ల గ్రామంలో వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు దళిత సంఘాల నాయకులు, అభిమానులు, బంధుమిత్రులు, హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా ఫ్రాంక్లిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఉంటూ సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం దళితుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. చివరిగా ఫ్రాంక్లిన్ కుమార్తె మహిత, ఫ్రాంక్లిన్ సహోదరుడు పోలయ్య(మార్క్) మాట్లాడుతూ మీరు మమ్మల్ని విడిచిపెట్టి అప్పుడే



ఏడాది గడిచినా మీ జ్ఞాపకాలు మీరు చూపిన మార్గం మా గుండెల్లో ఎప్పటికీ సజీవంగానే ఉంటాయి,మాపైమీరు చూపించిన ప్రేమానురాగాలు ఎప్పటికీ మరువలేనివి అని మీరు లేని లోటు ఏనాటికి పూడ్చలేనివి అంటూ భావోద్వేగానికి గురయ్యారు.

## మాచర్లలో జూన్ 1న ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



బి.వేణుబాబు,
మాచర్ల మున్సిపల్ కమిషనర్.

**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, మే 30 ;**

మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని అన్ని వార్డుల్లో జూన్ 1, 2026న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇంటింటికీ పంపిణీ చేయడానికి పురపాలక సంఘ కమిషనర్ డి. వేణుబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఉదయం 6.30 గంటల నుంచే పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుంది. పింఛన్ల పంపిణీ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు వివిధ వార్డు సచివాలయాలకు నోడల్ అధికారులను నియమించారు. వార్డు సచివాలయాల సిబ్బందితో కలిసి పింఛన్ల పంపిణీ సజావుగా జరిగేలా వీరు పర్యవేక్షించనున్నారు. మున్సిపల్ పరిధిలోని 16 వార్డులలో 101 మంది వార్డు సెక్రటరీల ద్వారా మొత్తం 6,258 మంది లబ్ధిదారులకు రూ.2,82,83,500 విలువైన పింఛన్లు పంపిణీ చేయనున్నారు. నిర్దేశిత సమయానికి పంపిణీ సిబ్బంది పింఛన్ పంపిణీ యాప్లో లాగిన్ అయి లబ్ధిదారులకు త్వరితగతిన పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా, వేగవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఉత్తర్వుల ప్రతులను పంపించారు.



# చిన్న వెంకన్న సేవలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిట్ర శివన్నారాయణ.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
మే 30 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయానికి శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిట్ర శివన్నారాయణ విచ్చేశారు. ఆయనకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికి,వేదపండితులు వేద ఆశీర్వచనం అందజేశారు.అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు .ఈ సందర్భంగా ఆయన స్వామివారి అనుగ్రహం రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. ఆలయ ఆధ్యాత్మిక వైభవం, ప్రశాంత వాతావరణం భక్తులకు దివ్యానుభూతిని కలిగిస్తుందని పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ భక్తులతో మమేకమయ్యారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చిలకా వీరస్వామి, ద్వారకాతిరుమల



దేవస్థానం ట్రస్ట్ బోర్డు స్పెషల్ ఇన్వైటీ తాండ్ర సందీప్, ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ మైలు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు మెట్టపల్లి మాణిక్యాలరావు, మండలి యువమోర్చా అధ్యక్షుడు రాయపాటి శివరాజు, ప్రధాన కార్యదర్శి పడమటి పల్లంరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్శన ద్వారా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

# డాక్టర్ జి. మహేష్ నేతృత్వంలో ఆసుపత్రిలో వరల్డ్ నో టొబాకో డే అవగాహన శిబిరం

జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి , మే 30 :

ప్రపంచ నో టొబాకో డే సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు ధూమపానం హానులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో డా. దత్తశ్రీ ముఖ్య ప్రసంగం చేశారు.

డా. దత్తశ్రీ ప్రసంగంలో పొగాకు వాడకం వల్ల కలిగే ప్రాథమిక మరియు దీర్ఘకాలిక హానులను వివరించారు. ఆయన తెలిపినట్లే, ధూమపానం ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె సంబంధిత రుగ్మతలు మరియు ఇతర ప్రాణాంతక వ్యాధులకు ప్రధాన కారకంగా మారుతుందని చెప్పారు.

వెంటనే ధూమపానం మానితే వ్యక్తుల ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చని, జీవనశైలిలో సానుకూల




మార్పులు తెస్తే దీర్ఘకాలికంగా బహుముఖ శారీరక ప్రయోజనాలు ఉంటాయని డా. దత్తశ్రీ ప్రజలను ఆకర్షణీయంగా ప్రోత్సహించారు.

కార్యక్రమంలో లక్ష్మీకుమారి హెడ్‌నర్స్ మరియు స్టాఫ్ నర్సులు, ఆసుపత్రి ఇతర సిబ్బంది భాగంగా పాల్గొన్నారు. ఆస్పత్రికి చేరుకున్న ప్రజలకు వైద్య సలహాలు, ధూమపానం మానే విధానాలు, నిరోధక చర్యల గురించి వివరణాత్మక సమాచారం ఇచ్చారు.




అలాగే ఆసుపత్రి వారు సంబంధిత సమాచార పత్రికలు కూడా వితరణ చేశారు.

పబ్లిక్ హెల్త్ సేవలపై ప్రజల అవగాహన పెంచుకోవడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఆసుపత్రి అధికారులు తెలిపారు.

కార్యక్రమం శాంతిపూర్వకంగా, తెలివైన సూచనలతో విజయవంతంగా ముగిసింది.

# ఎమ్మెస్సార్ ట్రస్ట్ సేవా స్ఫూర్తి...
# శ్రీవారి భక్తులకు 5000 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ.






జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
మే 30 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకోవడానికి శనివారం విచ్చేసిన వేలాది మంది భక్తులకు ఎమ్మెస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ద్వారా సుమారు 5,000 మందికి పైగా భక్తులకు మజ్జిగను అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పశ్చిమ గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మొగతడకల శ్రీనివాసరావు వారి సతీమణి మాజీ జడ్పీటీసీ సభ్యులు లక్ష్మి రమణి హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దైవ దర్శనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చి, వారికి స్వల్ప ఉపశమనం కలిగించడమే లక్ష్యంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాకనాటి శేషుబాబు, జనసేన పార్టీ నాయకులు మొయ్య శివ కుమార్, ద్వారకాతిరుమల మండల వాణిజ్య సెల్ అధ్యక్షుడు మహంకాళి, అలాగే యన్నంశెట్టి తేజ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కఠినమైన ఎండలను సైతం లెక్కచేయకుండా భక్తులకు అండగా నిలిచిన ఎమ్మెస్సార్ ట్రస్ట్ నిర్వాహకులను, పాలుపంచుకున్న నాయకులను భక్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# నేటితో ముగియనున్న జనాభా గణన.. మిగిలిపోయిన వారు ఓ నమోదు చేసుకోవాలని అధికారుల సూచన!

## జనగణన పూర్తి చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎన్ గంగిరెడ్డి సూచన



జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు మే 31

దేశంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న 2027 జనాభా గణనకు ఆంధ్రప్రదేశ్ లో నేడే అనగా మే 30 శనివారం ఆఖరి రోజు కాగా ఇప్పటివరకు తమ ఇంటి వివరాలు నమోదు చేసుకోని కుటుంబాలు, నేడు మే 30 శనివారం అర్ధరాత్రిలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

గడువు ముగింపు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రెండు దశలుగా జరుగుతున్న ఈ జనాభా గణనలో, ఇళ్ల జాబితా / స్వీయ గణన ప్రక్రియ నేడు ముగియనుంది.డిజిటల్ విధానం: ఎవరైనా ప్రభుత్వ గణన సిబ్బందిని కలవలేని పక్షంలో, అధికారిక వెబ్‌సైట్ ద్వారా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది

ప్రక్రియ పూర్తి చేయడం ఎలా? ప్రజలు స్వీయ గణన పోర్టల్ ద్వారా తమ రాష్ట్రం పేరు ఎంచుకుని, కుటుంబ పెద్ద వివరాలు, మొబైల్ నంబర్ నమోదు చేసి ఓటీపీ ద్వారా లాగిన్ అయి పూర్తి వివరాలను సమర్పించవచ్చు.

అధికారుల హెచ్చరిక ఈ గడువు ముగిసిన తర్వాత వివరాలు నమోదు చేసుకోవడం కష్టతరం అవుతుందని, భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర లబ్ధి పొందే సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి ప్రజలు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా వెంటనే వివరాలు అందించాలని కోరుతున్నారు.ముగింపు గణన ప్రక్రియ సజావుగా పూర్తి కావడానికి స్థానిక ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పర్యవేక్షిస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ సమాచారాన్ని అందించి, జనాభా లెక్కల సేకరణలో భాగస్వాములు కావాలని అధికారులు పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు..

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ ఎన్ గంగిరెడ్డి ఆకాంక్షించారు...

# 56 వసంతశీ సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,మే31

గాజువాక జోన్ బాధ్యులు కార్యదర్శి గొలగాని అప్పారావు 64,65 86,87,88 వార్డుల పారిశుద్ధ్యం కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించి నేడు సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జివియంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్గా సాధించిన హక్కులు, కార్మికుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ప్రతిఘటనకు పోరాటాలు చేస్త సాధించిన విజయాలు కొనియాడారు అలాగే దోపిడీ వ్యవస్థను అంతం చేయడం కార్మిక వర్గం ఐక్యతను సాధించడం వర్గ పోరాటాన్ని బలోపేతం చేయడం




కార్మికులు లేకుండా కష్టజీవులు లేకుండా బతుకు జట్కా బండి ప్రయాణం సాగదు అని అన్నారు


నక్క నాగరాజు(అధ్యక్షులు) గణేష్ మీనాక్షి, అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు

# కేసీపీ జీఎం వెంకటరమణను ఘనంగా సత్కరించిన యాగంటి

- సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి నాణ్యమైన సిమెంటు అందించిన ఘనత కేసీపీది
- కేసీపీ జీఎం వెంకటరమణకు ఉత్తమ యాజమాన్య పురస్కారం అందుకోవడంపై యాగంటి హర్షం వ్యక్తం
- అవార్డు రావడానికి ప్రధాన కారణం జీఎం వెంకటరమణ కృషి, ఉత్తమ పరిపాలనే కారణం

జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి, మే 30:

భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తొలి రోజుల్లోనే సుమారు 65 సంవత్సరాల క్రితమే పారిశ్రామికంగా వెనుకబడ్డ మాచర్ల ప్రాంతంలో వెలగపూడి రామకృష్ణ కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీని స్థాపించి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని యాగంటి తెలిపారు. అలాగే చదువు లేని వారికి కూడా ఫ్యాక్టరీలో ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. అయితే ఈ నెల 20 వ తేదీన కేసీపీ యాజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ యాజమాన్య అవార్డు రావడం పై యాగంటి హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డును కేసీపీ జీఎం వెంకటరమణ ఏపీ కార్మిక శాఖ మంత్రి సుభాష్ చేతుల మీదుగా అందుకోవడం అభినందనీయమని యాగంటి అన్నారు. కాగా సంస్థ ప్రారంభించినప్పటి నుంచి కూడా నాణ్యమైన సిమెంట్ను ఉత్పత్తి చేస్తూ



ప్రజల అభిమానాన్ని, నమ్మకాన్ని చూరగొన్న ఏకైక సంస్థ కేసీపీ అని యాగంటి పేర్కొన్నారు. ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికుల, ఉద్యోగస్తుల సంక్షేమం వారి భద్రత ఫ్యాక్టరీ పరిసరాలు, పరిశుభ్రత, కాలనీలో ఉద్యోగస్తులకు పలు సౌకర్యాలు కల్పించిన ఘనత కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీకే దక్కుతుందన్నారు. అలాగే కేసీపీ సీఎస్ఆర్ ఫండ్ ద్వారా మాచర్ల మరియు పరిసర గ్రామాలకు అభివృద్ధిలో నిధులు కేటాయించిన ఘనత కేసీపీదేనన్నారు. ఇటీవల కేసీపీ ఉద్యోగస్తులు 70 మందికి మాచర్ల పట్టణంలో ఒక్కొక్క ఉద్యోగస్తునికి రూ.25 లక్షల విలువగల ఇండ్ల స్థలాలను కేటాయించిన ఘనత కేసీపీ కే దక్కిందన్నారు.కేసీపీ యాజమాన్యం వారు సంస్థలో పనిచేసే ఉద్యోగస్తుల ను సొంత బిడ్డల్లా చూసుకొని వారి సంక్షేమానికి,భద్రతకు పెద్దపీట వేశారన్నారు.

అలాగే ఫ్యాక్టరీ లో పనిచేసే ఉద్యోగస్తులు కూడా అంకితభావంతో పనిచేసి ఫ్యాక్టరీ అభివృద్ధిలో వారు కీలకపాత్ర పోషించారన్నారు. అలాగే ఈ సంస్థ యొక్క కార్మిక నాయకులు, అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ లక్ష్మీనారాయణ యాజమాన్యానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి ఫ్యాక్టరీ అభివృద్ధిలో వారి వంతు పాత్ర పోషించారన్నారు. అలాగే రాబోయే రోజుల్లో ఇలాంటి అవార్డులు రివార్డులు మరెన్నో తీసుకోవాలని మాచర్ల పరిసర ప్రాంతా అభివృద్ధిలో కూడా కెసిపి యాజమాన్యం వారు ప్రత్యేక చొరవ చూపాలని యాగంటి కోరారు. ముఖ్యంగా కేసీపీ యాజమాన్యం వారు వారి సొంత నిధులతో మాచర్ల ప్రాంత అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని యాగంటి గారు కోరారు. ఈ నేపథ్యంలో యాగంటి మల్లిఖార్జునరావు గారు శనివారం కేసీపీ ఫ్యాక్టరీ జీఎం వెంకటరమణను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో యాగంటితో పాటు హెచ్ఆర్ ఉదయ్ కుమార్, టీడీపీ నాయకులు వంగవరపు కోటేశ్వరరావు, తిక్క కొండలు, ప్రసాద్ రావు, గాజుల గణేష్ తదితరులు ఉన్నారు.

# సాలా బాద్ లో విద్యుత్ కార్మికునికి కరెంట్ షాక్ తో గాయాలు

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 30:

ఒంటిమిట్ట మండలం సాలబాదు గ్రామంలో శనివారం నూతనంగా ట్రాన్స్ ఫార్మర్ నిర్మాణ పనులు చేపడుతుండగా కరెంటు స్థంభం పై నుండి రమణ అనే కార్మికుడు విద్యుత్ షాక్ తో కిందబడి గాయాల పాలయ్యాడు. రమణ కు 30 శాతం శరీరం కాలినట్లు సమాచారం. ఈ మేరకు రమణ ను 108 లో కడప రిమ్స్ కు చికిత్స నిమిత్తం తరలించారు .

# పదవీ విరమణ కార్యక్రమంలో
# ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి






జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, మే 30;

మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణమండపం నందు శనివారం జరిగిన మాచర్ల ఏపీఎస్ ఆర్టీసీ డిపోలో సూపర్వైజర్ గా పనిచేసినటువంటి కోనుగంటి చంద్రశేఖర్ రెడ్డి పదవీవిరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి దంపతులను పూలమాలలతో, శాలువాలతో సత్కరించారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఘట్టాన్ని పూర్తి చేసుకుని, విశ్రాంతి జీవితంలోకి అడుగుపెట్టిన మీరు ఇన్నాళ్లు అందించిన నిరంతర సేవలు ఎంతో అభినందనీయమని అన్నారు. మీ శేష జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యంగా మరియు సంతోషంగా సాగాలని, విధి నిర్వహణలో చూపిన ప్రతిభను, క్రమశిక్షణను అంకితభావంతో కృషి చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.




# అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నవులూరి శివారెడ్డి నియామకం

జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 30;

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన పార్టీ గా అవతరించిన అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నవులూరి శివారెడ్డి ని నియమించటం జరిగిందని అమరావతి పార్టీ వ్యవస్థాపకులు దేగల సైద రాజు తెలిపారు.

# యర్రబోరెపల్లెలో పెన్షన్ పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే అమిలినేని.

కుందుర్పి మే, 30,జనసముద్రం న్యూస్:

నేడు ఆరాధనోత్సవంలో పాల్గొననున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు రానున్న రెండు రోజులలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ సంక్షేమ, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, మే 31 మరియు జూన్ 1తేదీల్లోనిర్వహించేకార్యక్రమాలకుహాజరుకానున్నారు.

ఈ మేరకు ఎమ్మెల్యే కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆదివారం ఉదయం 8 గంటలకు సద్గురు గుడికల్ అల్లీపీరా స్వాముల వారి 20వ ఆరాధనోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

ఆరాధనోత్సవంలో స్వాముల వారికి ప్రత్యేక పూజలు, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్న ఈ సందర్భంగా భక్తులతో, మరియు ప్రజల తో మమేకమై కార్యక్రమ నిర్వహణపై నిర్వాహకులను అభినందించనున్నారు.

అనంతరం జూన్ 1వ తేదీ ఉదయం 8 గంటలకు శెట్టూరు మండలంలోని యరబోరెపల్లి గ్రామంలో నిర్వహించే ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే



పాల్గొననున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు మరియు ఇతర లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయనున్నారు.

ప్రతి నెల మొదటి తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

గ్రామస్థుల సమక్షంలో పింఛన్ల పంపిణీ చేపట్టి లబ్ధిదారులతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడనున్నారు.

గ్రామ ప్రజల సమస్యలు, స్థానిక అవసరాలు, అభివృద్ధి పనుల పురోగతిపై కూడా ఎమ్మెల్యే తెలుసు కొనే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు చేరుతున్న తీరును పరిశీలించనున్నారు.

యరబోరెపల్లి గ్రామంలో కార్యక్రమం విజయవంతం చేసేందుకు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

పింఛన్ల పంపిణీ కేంద్రం వద్ద తాగునీరు, నీడ, కూర్చునే సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

ఈ రెండు కార్యక్రమాలకు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. అలాగే ప్రజలు కూడా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని శాసనసభ్యులు కోరారు.

కళ్యాణదుర్గం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమాలకు హాజరై విస్తృతంగా వార్తా కవరేజ్ అందించాలని ఎమ్మెల్యే కార్యాలయం విజ్ఞప్తి చేసింది. ప్రజా సంక్షేమ కార్యక్రమాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని పేర్కొంది.